సుందరం. "అమ్మా — అమ్మా" అంటూ వచ్చి వంటింటిలోకి ఉరికేడు.

అమ్మ పలకలేదుగానీ చెల్లెలు రాధ, "అబ్బబ్బ, ఏందుకంత గొంతు చించుకుంటావు, బావూ!" అంటూ ఎదురయింది.

అప్పటి స్నానంచేసింది కాబోలు జుట్టు ఇంకా తడి ఆరలేదు. ముఖాన్నా ఒకటిరెండు నీటిబిందువులు ఆమె తెల్లని ఫాలభాగాన మెరుస్తున్నవి.

ఒక్క క్షణం ముగ్ధుడై వాత్సల్యపూరితంగా చెల్లెలివంక చూసేడు అన్న.

మరుక్షణంలో అన్నాడు: "గొంతు చించుకుంటున్నానా? నీ వివాహాన్ని గురించి ముఖ్యమయిన జాబు ఒకటి ఇప్పుడిప్పుడే బాడ్మింటన్ కోర్టు దగ్గరనించి వస్తేనూ!"

గొంతువంక నోరంత నోటిని అలాగ తెరిచి చూస్తూండి పోయింది రాధ.

"ఏమిటేంటే, అలా స్తంభించుకు పోయినావ్?" చేత్తో కాసిని నీళ్ళు ముఖంపైన కొట్టబోయినాడు సుందరం.

రాధ పక్కకు తప్పుకొని ఉదాసీనత నటిస్తూ, "సరే, అమ్మ వచ్చినతరవాత ఇస్తాను. అలా కిటికీలో పెట్టేసి వెళ్ళు" అన్నది.

వెంటనే "సరే" అని గదిలోనుంచి కవరు ఒకటి తెచ్చి కిటికీలో పెట్టి వెళ్ళిపోయినాడు సుందరం.

అన్న గదిలోంచి బయటికి వెళ్ళేడని స్థిరపరుచుకుని మెల్లిగా నడుస్తూ కిటికీ దగ్గరికి వెళ్ళి కవరు అందుకుని లోనున్న జాబు తీసింది రాధ. ఆమె చేతులు కొంచెం వణికేయి.

తీరా చూస్తే అది తెల్లకాగితమే!

ఉసూరుమంది రాధ. అన్న పని ఇది.

అవతలినుంచి "కుంయ్" మన్నాడు సుందరం.

ఒళ్ళు ఝల్లుమనగా గ్లాసులో నీళ్ళు అవతల పోసి పూజామందిరంలోకి ఉరికి దాక్కుంది రాధ. ఆ కన్నె మనసు కవరులోని కాగితంలో వ్రాయబడిన విషయాల్ని పరిపరివిధాలా ఊహించుకుంది. 'వరుడెవరు? ఏ ఊరు? ఉద్యోగం, అందం, ఒడ్డూ, పొడుగూ...'

పూజామందిరంలో ప్రమిదలోని జ్యోతి కాంతి వెలుగుతూంది. ఆ కాంతిలో వేణుగోపాలమూర్తి విగ్రహం.

'కానీ తన మేనబావ — వేణు? తనకు కావలసి ఉన్న...?'

ఉత్సాహం మళ్ళీ కించిత్తు చల్లారినట్లనిపించింది ఆమెకు. అమెరికా వెళ్ళి ఉన్నత విద్యలు నేర్చుకుంటున్న బావను తలుచుకోగానే ఆమె ఊహావిహంగం కిందికీ పైకీ ఊగసాగింది. మరి ఆ ఉత్తరం వచ్చిన బావకు శాస్త్రి ఎవరో!

బయట మాటలు వినబడేసరికి ఆమె ఆలోచించడం మానివేసి వినాలనే ఆదుర్దా మనస్సులో అణుచుకోలేక గబగబా బయటి తలుపు చాటుకు పరిగెత్తింది.

"పెన్నపేటే అత్తయ్య దగ్గరనించే అమ్మా. పెళ్ళి విషయం."

"ఏమని రాశారుటా? అసలెప్పుడు వచ్చింది ఉత్తరం?"

మనసు తెలియని, మనసంటూ లేని ప్రాయంలోనే మమతలు ఏర్పడతాయి. మనసు వికసించేకొలది మరికొన్ని మమతలు ఏర్పడతాయి. అవి జీవితానికి ప్రతిబంధకాలుగా మారనంత కాలమూ మనుషులకు సమస్యలు ఉండవు. ఏది ఎన్నుకొంటే ఏమౌతుందోననే ప్రశ్న ఏర్పడితే మాత్రం ఆలోచన సాగదు. మరి మార్గం?

---

"నేను బాడ్మింటన్ కోర్టు దగ్గర ఉన్నాను. పోస్టు నరసింహయ్య వచ్చి ఇచ్చి వెళ్ళేడు."

"ఏదీ చదువు." రాధకు తెలుసు, అమ్మ తనకంటె ఆత్రంగా ఉందని! ఆమెకూడా తనమాదిరే ఆలోచిస్తూంది కాబోలు. అవును మరి. అతను బాగా చదువుకున్నాడు. ఆస్తిపాస్తుల విషయంలో తమకంటె రెండింతలు గొప్ప. వేణును తలుచుకోగానే రాధ పెదాలు కంపించేయి. రాధ చెవుల్ని రిక్కించి వినసాగింది.

"మహారాజశ్రీ... చిరంజీవి వేణు పది రోజుల క్రితం అమెరికానించి ఇక్కడికి వచ్చేడు. మీ వీలును చూసుకుని మాకు కబురుచేస్తే . . . సుముహూర్తం నిర్ణయించి పంపండి. వివరంగా అన్ని విషయాలు వ్రాయండి. చి. వేణు మిమ్మల్ని అందర్నీ చూడాలనీ, మీకు కబుర్లు చెప్పాలనీ ఆత్రపడుతున్నాడు. వచ్చే సోమవారంనాడు అక్కడికి వస్తాడు..."

'అబ్బ, మధ్యనొక సోమవారం ఏడ్చింది కావాలు' అనుకుంది రాధ.

ఉత్తరంలో అన్నయ్య చదివిన ప్రతిఅక్షరమూ రాధ అంతరంగంలో అచ్చుపడ్డది. మనస్సులో మర్మరధ్వనులు వినిపించేయి. కళ్ళలో పన్నీరు నిండింది. 'బావే, నా బావే' అనుకున్నది ఆమె మనస్సు.

* * * *

"ఎంత అమెరికా వెళ్ళివస్తూంటే ఏం? గర్వం లేదండీ. కలకత్తా పోయినందుకే కరణంగారబ్బాయి కెంత బడాయో!" భర్తతో అన్నది రాధ తల్లి ఆ సాయంత్రం.

ఆ రెండురోజులూ ఆ ఇంట్లో ఎవరేది మాట్లాడినా అది వేణును గురించే. అందరి పెదాలూ వేణునే పలికేయి.

రెండోరోజునే సుగుణాకరరావు భార్యతో అన్నాడు: "అమ్మాయి సమస్య భగవంతుడి దయవల్ల తీరింది... ఇహ అబ్బాయి విషయం..."

"ఆఁ, ఇప్పుడేం తొందర వచ్చింది కనక."

ఆమె ఉదాసీనత ఆయనకు అర్థంకాలేదు. "అదేమిటి? వాడి చదువు పూర్తయ్యె. ప్రాక్టీసు కూడా మొదలెట్టబోతున్నాడాయె. పెళ్ళిమాట మనం తలపెట్టకపోతే వాడేమనుకుంటాడు?"

"అయినా తగ్గ సంబంధాలు వచ్చినప్పటి మాట గదండీ." పొడిగా నిట్టూర్చి అన్నదామె. "అంతస్తులూ, సంప్రదాయాలూ అవీ కలవాలా?"

సుగుణాకరరావు నవ్వేడు. "ఇదిగో, చూడూ. ఆ మాటే మా కిష్టం అనుకున్నట్లయితే..."

ఆయన మాటలు పూర్తికాకుండానే ఆమె అందుకుంది. "మీకు ప్రతిదీ ఇంకోదానితో ముడివేయడం అలవాటు. వాళ్ళు మన కయినవాళ్ళు. వాళ్ళ కిష్టమైంది. మనకూ ఇష్టమైంది..."

సుగుణాకరరావుగారు కాసేపు మాట్లాడలేదు. తరవాత "అయితే శైలజని అబ్బాయికి చేసుకోవడం నీ కిష్టం లేదన్న మాటేనా?" అని అడిగేడు.

కొంచెం రుసరుసలాడిం దామె. "నే నడక్కుండానే అన్నానని అన్వయించుకోవడం మీ కలవాటు. మీ కెంత ఇష్టమున్నా అబ్బాయి ఒప్పుకున్నప్పటి మాట గదా!"

సుగుణాకరరావుగారు పెద్దగా నవ్వి, "అబ్బాయి మాట అలా ఉండనీ. కాసేపు అబ్బాయి ఒప్పుకున్నాడే అనుకో. మరి తల్లిగా నీ మాటేమిటి?" అన్నాడు.

"ఏమోలెద్దురూ. మీతో నేను వాదించలేను. వాడో పిల్లని చూసి 'ఈ అమ్మాయి నచ్చింది' అన్నప్పుడు అంతస్తూ, సంప్రదాయం బాగుంటే చేసెయ్యండి. మధ్య నాదేముంది?" అని విసుక్కుని పోయిందామె.

ఆమె అలా వెళ్ళిపోవడంతో ప్రదర్శించిన వైముఖ్యం ఆయనకు అర్థంకాకపోలేదు. కానీ తల పంకించి తాత్త్వికునిలా నవ్వుకున్నా డాయన.

బయటివేపు వసారాలో కూర్చున్న సుందరం ఇద్దరి మాటలూ విన్నాడు. తండ్రిదేమో వెన్నలాంటి మనస్సు. వేడి తగిలితే చాలు ఇట్టే కరిగిపోతుంది. అవతలివాళ్ళు ఎవరయినా కష్టపడటంకూడా ఆయనకు కష్టంగా ఉంటుంది.

మరి తల్లి మాటో? సుందరం దృష్టిలో ఆమె వాదనా సరిఅయినదే. తనను వెన్నంటి కాపాడుతూ, కష్టసుఖాలలో నీడలా తన్ననుసరిస్తూ వచ్చే భాగస్వామినిని ఎన్నుకోవడంలో తప్పటడుగు వేస్తే జీవితాంతం విచారించవలసి ఉంటుంది.

తన మాటకి సుందరం కొంచెం ఇరుకున పడ్డాడు. ఇంతవరకూ తాను పెళ్ళిని గురించి ఒక నిశ్చితాభిప్రాయానికి రాలేదు. 'పిల్ల ఈ విధంగా ఉంటే... అలాగుంటే' ... అసలా ముచ్చటే ఆలోచించలేదు.

మనస్సులో శైలజ మెదిలింది. ఆమె తన మేనమరదలు. పేదఇంటి పిల్ల. నాన్నగారి హృదయం కోరిన కోడలు. ఆమె రూపురేఖ లెలాంటివో? అలా నెంతసేపు ఆలోచించినా ఆమె రూపం గుర్తుకు రాలేదు.

* * * *


సుందరానికి విసుగెత్తింది. రెండుసార్లు టీ తాగేడు. ఉబుసుపోకకు ఒక సిగరెట్టుకూడా కాల్చేడు. రైలు అర్ధఘంట లేటు. ఈ కొసనుంచి ఆ కొసకు ప్లాటుఫారంమీద నాలుగైదుసార్లు తిరిగేడు.

వేణు జ్ఞాపకం వచ్చేడు సుందరానికి. 'వేణు ఎంత మంచివాడు!' ఇది తానిచ్చిన యోగ్యతాపత్రం కాదు. తమ ఇంట్లో అందరూ ఇచ్చింది. అడక్కముందే పెళ్ళాడతాననేవాళ్ళు ఎందరు? పైగా వాడు కోరిన కట్నంతో ఎంతమంది కాళ్ళముందు వాలరూ?


"ఒరేయ్, బావా!" వేణు ఉత్తరం జేబులోనుంచి తీసి చదువుకోసాగేడు సుందరం మళ్ళీ. "వస్తున్నానురా. రెండురోజుల్లో ఝామున అక్కడ వాలుతున్నా. అబ్బ, నా కెంత ఆనందంగా ఉందిరా! మూడేళ్ళపాటు

---

**మామునూరు రుక్మిణీదేవి**




నేనిచ్చే తండ్రి భారత్ నాట ఏమ్ కుర్చీలు.
పలి ఇంటా, ఆఫీసులో
తప్పక ఉండవలసినవి.



శ్రీ ... అండ్ కం. ... 14.



ఎక్కువ గుడ్లకు




బాస్కెట్ బ్రాండ్
కోళ్ళ ఆహారం

స్టాకిస్టులు
ఏలూరు:
మైసూర్ ఫెర్టిలైజర్ కం., రోస్ స్ట్రీట్.
విజయవాడ:
మైసూర్ ఫెర్టిలైజర్ కం., గాంధినగరం.
ఉత్పత్తిదార్లు:
మైసూర్ ఫీడ్స్ (ప్రై) లిమిటెడ్.
230, పాత తరుగుపేట,
బెంగుళూరు—2


మన వాతావరణమూ, పరిసరాలూ అన్నీ మరిచిపోయి వనవాసం చేసివచ్చిన తరవాత మిమ్మల్ని అందర్నీ చూడా అని ఎంత ఆదుర్దా! కలకత్తాలో అమ్మా నాన్నల్ని చూసిన తరవాత మనస్సుకి కొంత ఊరట కలిగింది. మిమ్మల్ని చూస్తేనేకాని ఇంకాస్త సంతృప్తి పొందదీ ప్రాణి.

"అప్పట్లో నేను విదేశాలకి వెళ్ళినప్పుడు, మా లాంటి బింకంగా ఉంటాననీ మీ రెవరైనా అనుకుంటున్నారా? సందేహం కాయి. నీకంటే చనువుగా అందరి మధ్యా తిరగ గలను. నీకంటే ఎంతో సరళంగా ఉండగలను. నేను ఇలాంటివాణ్ణి అనుకుని స్టేషనుకి బండి కట్టుకుని రాకపొయ్యేవుడా, బావా! కాశీనుంచి రాజకుమారుడిలా అవస్థపడవలసివచ్చింది. ప్రస్తుతానికి బై బై."

'వేణు చిన్నప్పుడు చిలిపి అయితే ఉత్తరాన్నిబట్టి చూస్తే ఇప్పుడూ అంతే.' నవ్వుకుంటూ అనుకున్నాడు సుందరం.

విసుగ్గా గడియారం చూసుకోబోయి రైలుకూత విని ఉలిక్కిపడ్డాడు.

ఉరుకుల పరుగులమీద రైలు రాగానే కంపార్టుమెంట్లన్నీ వెదకసాగేడు.

అక్కడెవరు? నవ్వుతూ, చేయి ఊపుతూ నడిచి ఎదురుగా వస్తూ వేణు! ఎర్రగా ఎత్తుగా అమెరికన్ హెయిర్ స్టయిలుతో, కోటూ, పాంటూ — మెగ్గా మన్నర్‌తో.

"సుందరం!"

"వేణూ!"

ఇద్దరూ కౌగలించుకున్నారు. సంతృప్తిగా ఒకర్ని ఒకరు చూసుకున్నారు.

* * * *

మేడమీద సుందరం బండిలోనుంచి దిగిన బావను చూడగానే గుండె ఝల్లుమన్నది, వేగంగా స్పందించ సాగింది, కించిత్కంపనం శరీరాన్ని ఆవరించింది రాధకు.

'అబ్బ, ఎంత గంభీర ప్రశాంత సుందర మందహాస మూర్తి!' ఒడలు పులకరించింది.

వేణు అందరితోనూ ఎంతో చనువుగా మాట్లాడు తున్నాడు. అక్కడా ఇక్కడా తారట్లాడుతూ ఉండిపో యింది రాధ. 'అబ్బ, ఆయనముందు కెలా వెళ్ళేది?'

వేణుని కలుసుకోవటం అనుకోకుండా తటస్థించింది రాధకు.

మేడమీది గదిలో తన సామాన్లు పెట్టేరని తెలుసుకుని వేణు స్నానంచేసిన తరవాత బట్టలు వేసుకోవడానికి గబగబా పైకి వెళ్ళేడు.

బావ గదిలో సామాను అమర్చి రేడియో ఏర్పాటు చేస్తూన్న రాధ దిగ్గుమంది. బయటికి రావడానికి ప్రయత్నించిందిగాని వీలు కుదరలేదు.

వేణు ఒళ్ళంతా కనులు చేసుకుని రాధను చూశాడు. సిగ్గుతో కూరుకుపోయింది రాధ

"ఏమ్, అమ్మాయీ!" పిలిచేడు వేణు.

కొంచెం కనురెప్పలెత్తి మోకాళ్ళవరకు చూసింది అతణ్ణి.

"ఊఁ."

"నీ పేరు?" కొంచెం దగ్గిరగా వస్తూ అడిగేడు. బెదురుతో దూరంగా జరిగి 'నీకు తెలీదా?' అన్నట్లు చూసింది రాధ.

"మాట్లాడవేం?" చిరుకోపం నటించేడు వేణు.

"... ... ..."

"ఇక్కడి కెందుకు వచ్చేవ్?"

రాధకు నవ్వు వచ్చింది బావ పిచ్చిప్రశ్నలకు. చిన్నగా కిలకిలమందికూడా.

"గది సర్దుదామని . . ." వినపడ్డదో లేదో.

"పల్లెటూరి పిల్లని నీకేం తెలుసు గది సర్దడం? సిగ్గుతో ముఖాన్ని ఎలాగా కనపడనీయకుండా దాచు కుంటున్నావు. ఆ ఫ్లవర్‌వేజ్ అలా టేబిల్‌కింద పెట్టేస్తే ఎలా? అది బల్లమీద ఉండాలి." కొంచెం జరిగి గడ్డంకింద చేయిఉంచి ముఖం పైకెత్తుతూ, "ఈ ముఖం ఇలా పైకి కనపడాలి" అన్నాడు అతను.

ఒక్కక్షణం పరిశీలనగా అతని ముఖాన్ని అవలోకించి గబుక్కున తప్పించుకుని మెట్లమీదుగా పెరటేరు దొర్లినట్లుగా దిగిపోయింది రాధ.

* * * *

సుందరం వ్రాసిన కథ ఒకటి మాగజైనులో అచ్చయింది. ఓ బీద మేనమరదల్ని ధన విద్యాబుద్ధి రూపవంతుడయిన ఓ యువకుడు వివాహం చేసుకోవడం ఇందులో ఇతివృత్తం.

కథానిక చదువుతుంటే రాధకు శైలజ పదిలే జ్ఞాపకం వచ్చింది. వేదగిరి మామయ్య చనిపోయి రెండు సంవత్సరాలయింది. మిగిలిన నాలుగెకరాల కొంప్రాస్తై వచ్చే ఆదాయంతో ఇద్దరు కూతుళ్ళను, ఒక కొడుకును పెంచుతూ పల్లెటూళ్ళో జీవనం చేస్తున్నది అత్తయ్య. ఎప్పుడో కాదాచిత్కంగా తప్పితే రాకపోకలూ జాబుల రాతలూ కూడా లేవు.

సాయంత్రం టిఫిను మేడపైకి పట్టుకువెళ్ళి నప్పుడు భార్యను అడిగేడు వేణు: "ఏమిటి, రాధ, మీ అన్నయ్య కథలోని నాయికనిగూర్చి ఏమిటో చెప్పుకుంటున్నారు. కాస్త చెప్పు."

"నాయికని గురించి అన్నయ్య వ్రాశాడుగా; ఇక నేను చెప్పేదేముంది?" చెప్పలేకోయింది రాధ.

చెయ్యి పట్టుకుని ఆపేడు భర్త. "అబ్బో, చెప్పవేయ్. మహా మీ అన్నయ్యగనక ప్రేమించాళ్ళగానీ, మాకూ కాస్తో కూస్తో చేతనవునులే."

నవ్వింది నిస్సహాయంగా రాధ.

సరసం మాని నిర్మలంగా రాధ కళ్ళలోకి చూస్తూ అన్నాడతను: "రాధా, అత్తయ్యకు కట్నమూ హోదాగల కుటుంబం కావాలని ఉన్నట్లుంది మరి ఆ అమ్మాయి వాళ్ళు బీదవాళ్ళని విన్నాను కదూ?"

రాధ తలవంచి అన్నది: "నాన్నకిమాత్రం ఈ సంబంధం తప్పక చెయ్యాలనుంది. అన్నయ్య నాలిగా ఉంటాడు. మాట్లాడ్డు. అమ్మ కిష్టం లేనిమాట నిజమే కానీ..."

"చెప్పు, ఆగిపోయినావేం?"

"చెప్పడానికేముంది, బావా." కనురెప్పలు వాల్చి చిరునవ్వు రేఖ గోచరిస్తుండగా అన్నది రాధ "అంతస్తులేడా అన్నది ఉత్త భ్రమ, బావా, మా అంతస్తు ఏమంత గొప్పదని నన్ను చేసుకున్నావు నువ్వు? ఏదో, ఒక్కొక్కళ్ళకి పూజా, పూర్వజన్మపుణ్యమూ కలిసి వస్తాయేమో?" అశ్రుబిందువులు రెండు వేణు చేతిమీద టపమన్నాయి.

"అమ్మ, అలా ఉత్తినే అగ్రహిస్తుచ్చేస్తే ఎలా?"

* * *

ఆ రాత్రి చకోరికకు పున్నమి.

శాలికి విరబూసిన పూలవెయ్యము.

వెన్నెల ఒత్తుగా కురుస్తూంది. వేసవిరాత్రులలోనూ ప్రాణానికి హాయి కలిగించేలా పూలతావులతో దక్షిణ పవనం చల్లగా మెల్లగా వీస్తూన్నది.

నీలాకాశం స్వచ్ఛత్వాన్ని చూస్తూ కునుకుపట్టని కళ్లను మూస్తూ తెరుస్తూ పడుకుంది శైలజ.

ముసలి లక్ష్మక్క తలుపు తీసుకొని వచ్చింది జాబోలు "అమ్మాయిగారు నిద్రపోతున్నారా?" అంటూ ప్రవేశించింది.

శైలజ కన్ను విప్పి, "ఇంకా లేదు" అంది బద్ధకంగా.

"చిన్నమ్మాయి ఏదీ?"

"అత్తయ్యతో. పని చూస్తున్నదిగావును."

"ఏమిటో ఆ పిచ్చితల్లికి ఒకటే మారిపి. అయితే పెళ్ళిసంగతి ఏమనుకుంటున్నారు?"

"ఏమిటి?" విస్తుపోతూ అన్నది శైలజ.

"అదేనమ్మా, తమకూ బావగారికీ . . ."

'పరిసరి' అనుకుంది శైలజ తనలో. ఇంతవరకు తాను విషయం గురించి ఆలోచించలేదు. ముసలిదాని కెందుకింత ఆదుర్దా! "ఏమో నాకేమి చెబుతారు, లక్ష్మక్కా" అంది. ఏదో ఒకటి అనంది పోదు ముసలిది.

"నువ్వో. పిచ్చితల్లివి. ఈ ఇల్లు, నీదమ్మా, తల్లీ. మీ అత్తయ్యగారిలా నువ్వు మళ్ళీ ఈ ఇల్లంతా నీది చేసుకు తిరగాలి, నీ చేతిమీదుగా మేం పళ్ళెపన్నం తినాలి, బంగారుతల్లీ. బావ నీతో మంచిగా ఉంటాడామ్మా?"

ముసలిదానితో ఎలా మాట్లాడాలో శైలజకు తెలియలేదు. ఆమె మాటల్లో నిస్వార్థప్రేమ ఉంటే ఉండవచ్చు. ఆపేక్ష ఉండవచ్చు. కానీ తనని పూర్తిగా పిచ్చి కట్టెని చేసి మాట్లాడుతూంది. బావ తనతో ఎలా ప్రవర్తించినా అలాంటి సంగతులు తనతో చెబుతానని ఎలా అనుకుందో, పాపం, వెర్రి లక్ష్మక్క! శైలజ సమాధానం చెప్పకుండా పడుకుంది.

లక్ష్మక్క వెళ్ళిపోయింది.

కొద్ది నిమిషాలక్రితం అనిపించిన నిద్ర కాస్తా పటాపంచలయింది. సుందరం బావ తనతో పెళ్ళి పిచ్చట్ల వాడావిడిలో మాట్లాడిన మాటలు తప్ప మరేమీ చెప్పుకోతగిన విషయాలు కనిపించలేదు శైలజకు. విడిగా సరదాకిగానీ, కులాసాగాగానీ ఎప్పుడేనా తనతో మాట్లాడేదా అతను? లేదు. తానంటే ఆయన మనస్సులో ఏలాంటి భావం ఉన్నదో? ఒకవేళ విశ్వాస్యంగా తనలాగే ఆయనా తనని ప్రేమిస్తున్నాడా? లేక అత్తయ్యలాగే ఆయనా అంతస్తునించి కిందికి చూస్తాడా? అక్కడికి తనకి మెట్లు లేవా?

తనను తాను వేసుకున్న ప్రశ్నలకు దేనికీ సమాధానం దొరకలేదు, శైలజకు.

"నీతో మాట్లాడాలి, అక్కా" అన్నది జలజ పొద్దున లేస్తూనే.

"ఏమిటే?" విస్మయం ప్రకటించింది శైలజ.

అక్క చేతిని పట్టుకు పెరటి పూలతోటలోకి లాక్కుపోయింది చెల్లెలు. అక్కడ ఆమె సరసన కూర్చుని చెప్పసాగింది: "రాత్రి అత్తయ్యతో అమ్మ మాట్లాడే మాటలు నే విన్నాను, అక్కా."

"ఏమిటి మాట్లాడింది?" ప్రమదటి మూసిని అడిగింది శైలజ.

"నీ పెళ్ళి విషయమే. సుందరం బావకి నిన్ను చేసుకోమని అమ్మ అడిగింది, శైలూ."

"ఆ ఆఁ?" ఆతోచనలో పడ్డది శైలజ.

"ఊఁ. అత్తయ్య! అసలు మనవాళ్ళ వేసత్తేనా, శైలూ? అబ్బ, ఆమె నరాల్లో గర్వమే ప్రవహిస్తూంది. రక్తం ఉంటే రక్తబంధం మరిచిపోయేదా?"

"జలజా, వ్యాఖ్యానాలు మాని విషయం క్లుప్తంగా చెప్పు."

"అదే చెబుతున్నాను. సుందరం బావకి చదువుకున్న అమ్మాయిని చేసుకోవాలని ఉన్నదట. అంతేగాదా కనీసం బి. ఏ. వరకూ చదివిఉండాలిట. సంగీతం వచ్చి ఉండాలిట. శైలూ, అమ్మని ఆమె అడిన నిష్ఠూరం..." జలజలమంది జలజ కన్నీరు.

కలవరపడి, "ఏమిటి, జలజా, ఏమిటున్నది?" అన్నది శైలజ.

"మనం బీదవాళ్ళం అనే ఉద్దేశ్యంతో కాదుట నిన్ను సుందరానికి చేసుకోకపోవడం. పిల్లనాడి కిష్టంలేదు గనుకట. పైగా ధనవంతులమన్న గర్వంతో చేసుకోలేదన్న నింద పదిమందిలోనూ ప్రచారం చేసినందు వల్ల మనకు ప్రయోజనం లేదుట. నిన్ను సుందరం దగ్గిరికి పంపించి పిల్చించి కన్నీళ్ళు పెట్టించి

> నిరర్థకమైన సవాటిలో క్షమార్పణలు
> అతి నిరర్థకమైనవి.
>
> — బక్స్టన్

మాయచేస్తే చెప్పాలాలదుట గానీ, అతనికి నిన్ను చేసుకోవడం సుతరామూ ఇష్టంలేదుట. తన అన్న బిడ్డ అన్న సంగతి తాను మరిచిపోలేదుట. తన వీలయినంత వరకు మనకి పెళ్ళిళ్ళకి డబ్బు సాయం చేస్తుందిట. అబ్బ . . . చెప్పలేనే, శైలూ." వెక్కుతూ శైలజను కావిలించుకుని ఏడ్చింది జలజ.

కళ్ళు ఒత్తుకుని, "జలజా, పిచ్చిదానా, ఇంతేనా? ఎందుకలా వెక్కి వెక్కి ఏడుస్తావు? అత్తయ్య అన్న దాంట్లో అబద్ధం ఏముంది? నాకూ, బావకూ పొంతన ఎలా కుదురుతుంది? చదువులోనూ, అందంలోనూ నేను బావకి ఏమాత్రం తగినదాన్ని కాను. అత్తయ్య అలా అన్నదని బాధపడడంకన్న అందులోని స్వాభావికత ఒప్పుకోవడం మంచిది కదూ!"

"శైలూ!" ఏడుస్తూ అన్నది జలజ. "నువ్వు ఉత్త వెర్రిదానివి. అత్తయ్య నిన్నెంత మోసం చేస్తున్నదో నీకు తెలీదు."

"జలజా, పిచ్చిగా బాధపడకే. మోసమూ లేదు ఏమీలేదు. అత్తయ్య మనకి సాయం చేస్తాననడమే పది వేలు. పెద్దది ఆమె దీవెన ఉంటే చాలు. ప్రపంచంలో మేనరికాలు జరిగితేనే రక్తసంబంధాలు నిలుస్తున్నాయా? పద పోదాం. ఎవరేనా వస్తారు." కళ్ళు తుడుస్తూ చెల్లెల్ని వెంట తీసుకుపోయింది శైలజ.

* * * *

"బావనా, రేపో మాపో స్వతంత్రజీవనం చెయ్యబోతున్నావు. నాకు మిగిలిన రాత్రుళ్ళు నిన్నొక ఇంటివాణ్ణి చెయ్యటమే."

"అంతటితో అయిపోయినట్టేనా, అమ్మా!"

"కాకపోయినా, ప్రపంచం దృష్టిలో అంతే. సరే. విషయం నీకు తెలుసు కనుక క్లుప్తంగా రెండు మాటలు చెబుతాను. శైలూని చూస్తూనే ఉన్నావుగా, ఆ పిల్ల మంచిదనమూ కలుపుగోలుతనమూ. చాలా బుద్ధిమంతురాలు. వాళ్ళ స్థితిగతులు ఇప్పుడు నీకు కొత్తగా చెప్పవలసింది లేదు. వాళ్ళకు ప్రస్తుతం మనకన్న ఆప్తులెవరూ లేరు. వేణుని రాధకి చేసుకోవాలని మన కెంతగా ఉండేదో నిన్ను శైలూకి చేసుకోవాలని వాళ్ళకీ అంతగా ఉండటం సహజం. ఏమంటావ్?"

జౌనన్నట్లు తల ఊపేడు సుందరం.

"నిన్ను ఆ అమ్మాయి, మన్నా అమ్మాయిని చిన్నప్పటం చూసుకుంటూనే ఉన్నారు. ఇతరుల అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా నీకా అమ్మాయిని వివాహం చేసుకోవడం ఇష్టం అవునా. కాదా? ఆలోచించుకుని రేపు ఉదయం ఏ సంగతీ చెప్పు. ఒకటి జ్ఞాపకం ఉంచుకో. నీ నిశ్చయానికి మా ఇద్దరిలో ఎవరి అభ్యంతరాలూ ఉండవనుకో నాన్న."

సుందరం గది విడిచి ఆవలికి పోయినాడు.

తాను శైలజను పెళ్ళిసందడిలో ఈ పదిహేను రోజులనుంచీ చూస్తూనే ఉన్నాడు. ఆమె మంచితనాన్ని గురించీ, ఆపేక్ష నిగురించీ తనకి సదభిప్రాయం ఉన్నది శైలు చామనచాయ. అప్సరసాసుందరి కాదు. గానీ ఆకర్షణీయమయినదానిలాగే కనిపిస్తూంది. చదువు కున్నది కాదుగానీ సంస్కారిణిలా ప్రవర్తిస్తూంది. ఆమె తన భార్య అయితే?

* * *

ఆ పగలల్లా జరిగిన దినచర్యను గూర్చి రాత్రి పక్కలలో పడుకుని అవలోకించుకుంటూ మునిగిపోయింది శైలజ. తానెంత కలుపుకుపోవాలని ప్రయత్నించినా ఆమె ముభావంగా ఉన్నది, బహుశా అత్తయ్య తన మనస్సులో నేను బావని నా కన్నీళ్ళతో వేధించి మనస్సు మార్చి పెళ్ళి చేసుకుంటానని అనుకుంటూండవచ్చు. అలాంటి ప్రయత్నం నేనేమి చెయ్యనని అత్తయ్యకి చెపితే ఆమె యథాపూర్వంగా చనువుగా ప్రవర్తించిఉండేదేమో?

జలజ ఇవ్వాళల్లా మూతి ముడుచుకుంది. దాని కెంత అభిమానమో! ఎందుకో దానికంత ఆశ, తన అక్కని సుందరం బావ చేసుకోవాలని! ఎందుకనో ఆ పట్టుదల! ఎంత అమాయకంగా అలా కోరుకున్నది, సాధ్యాసాధ్యాల సంగతి విస్మరించి!

'ఒక కోర్కె విఫలమైనంతమాత్రాన, జరగలేనిది అసంభవమైనదీ అయిన ఒక అనిష్టకార్యానికి అలో చన జరిగినంతమాత్రాన వాటినే దృష్టిలో ఉంచుమని వస్తున్న పదిమందినించీ తప్పించుకు తిరక్కుండా లేం కొందరు? అలా అయితే జీవితం ఎంతకాలం సంతృప్తికరంగా సాగుతుంది?' ఇవీ శైలజ మనస్సులో రేగిన ప్రశ్నలు.

"శైలూ!"

ఎదురుగా సుందరం నిలబడిఉన్నాడు.

"ఏం, బావా?" దిగ్గున లేచింది శైలజ.

రాత్రి పదకొండు గంటలు దాటింది. సన్నటి స్వచ్ఛమైన చంద్రిక.

# కుసుమ కోమలులు

## శ్రీపాద లక్ష్మీనారాయణమూర్తి

మిము (గుచ్చి వేధింప మించుపోయిన జాడ
        నిలిచి సింగారంపు చెలువు గూర్చి
దొంగతేంట్లను గొప్ప దొరలట్లు మన్నించి
        నెలలేని తేనెవిందుల నొసంగ
పట్టి బట్టిని చిత్రవధచేయు వ్యాపారి
        కరుడైన మేలి యత్తరువు లొసగి
నేర్పేడు భాగముల్ విడదీసి పరికించు
        పరిశోధకులకు మీ చరిత చెప్పి

ఆపదలు గూర్చువారని ఆత్మలోన
కోప మిసుమంతయును లేని మీ పగిదిని
ప్రేమతో ప్రాణమ్మైన నర్పింపగలుగు
వారు మనుజులలోన నున్నారె మహిని?

చిత్రకారుని కుంచె సృష్టించి యిచ్చెనే
        సహజమౌ రంగుల సౌరు మీకు
ఏ రసాయనశాల యిచ్చె ఘ్రాణేంద్రియ
        పర్వమ్ముగా మీకు పరిమళంబు
ఏ పట్టుసాలి అర్పించెనో మృదువైన
        కోకలబోలు రేకులను మీకు
ఏ పురాకృత పుణ్యమిచ్చె మీ కితరుల
        కానందమును గూర్చునట్టి బ్రతుకు

ఇన్ని యుండియు మీ ఆయు వింతలోనె
ముగియజేసిన దైవంబు బుద్ధిలోన
మేమనగవచ్చు? క్షణమాగి యేగరాదె
కాంచెదము మిమ్ము కన్నుల కరవుదీర.

చిరునవ్వు వెన్నెలల్ చిందు పల్వరుసతో
        మా ప్రియురాండ్రుండ మల్లెలార
సిగ్గుతో వెలువెక్కు చెక్కిళ్లతోడ మా
        రమణులుండంగ గులాబులార
తీర్చిదిద్దిన ముక్కుతీరు రాణించు మా
        చెలియలుండంగ సంపెంగలార
సోయగమ్ముల వాలుచూపులతోడ మా
        కాంతలుండగ నల్లకల్వలార
మృదుల తనువల్లులను ముద్దుపెదవి తేనె
లాదరమ్మున నందిచ్చు నతివలుండ
మిమ్ము గాంచుచునున్నట్లె నెమ్మనము
మురిసిపోవుచునుందుము పూవులార!

"ఇంకా నిద్రపోలా?"

"లేదు. ఇప్పుడే కునుకు పడుతున్నది. కాని ఏమిటి, బావా?"

"కూర్చోవా, శైలజా?"

"కూర్చో, బావా."

"ఇక్కడ కాదు — అక్కడ పెరటి తోటలోకి వెళ్దాం, పద."

"బావా!" శైలజ గొంతు వణికింది.

"నామీద నమ్మకం ఉంచేవే. అందరూ నిద్ర పోయారు. మాట్లాడవలసిన సమయం ఇదే."

శైలజ అటూ ఇటూ చూసి "పద" అని నెమ్మదిగా నడిచింది.

సిమెంటు అరుగుమీద కూర్చుని ఎదురుగా చూసి, "కూర్చో, భయపడకు" అన్నాడు సుందరం.

మందంగా నవ్వి, "భయం నిన్నుగురించి కాదు" అన్నది శైలజ.

"శైలజా, మనం కాసేపు నిష్కల్మషంగా మాట్లాడుకోవడం అవసరం."

"అవసరం అయినప్పుడు ఎందుకు వద్దంటాను, బావా. కానీ, స్వచ్ఛమయిన వెన్నెలలో కూర్చుని కపటంగా ఎవరు మాట్లాడగలరు?"

"మనిద్దరమూ వివాహం చేసుకోవడాన్ని గురించి నాన్నగారు నాతో ఈ నడుమ అన్నారు. అమ్మకేది ఇష్టంగా ఉన్నట్లు అనిపించదు. ఇదీ నా సంగతి నేను ప్రత్యేకంగా ఏమీ చెప్పలేను. నీమంచి నిర్ణయం తెలుసుకొని నీ భావాలు తెలుసుకున్న పిదప నేను నిర్ణయం చేసుకోగల నేమో..."

"కానీ. ఆగిపోయినావేం, బావా." ఆర్ద్రయుతతో నవ్వింది శైలజ.

"శైలజా!" నిట్టూర్చి చెప్పసాగేడు సుందరం. "నీ హృదయం ఎలాంటిదో నే నెరగను. నేటివరకూ మన ఇద్దరి వివాహానికి పరస్పరం కాంక్షించే పరిస్థితుల్ని పెద్దలు కల్పించనూలేదు; మనమూ ప్రతిపాదించు కోలేదు. వివాహం అనగానే యువతీయువకులందో ఏవేవో అభిరుచులూ కోరికలూ ఉంటూంటాయి. అలాగే నీ నా మనస్సులలోకూడా ఉండవచ్చు. ఏమంటావు?"

ఆమె ఊకొట్టినపిదప జాగ్రత్తగా అన్నాడు సుందరం: "ఈ సాయంత్రం ఒకటిరెండుసార్లు సౌందర్యమూ, చదువూ—ఇలాంటి పెళ్లికూతుళ్లకి అవసరమని భావించే అర్హతల్ని వేటిని గురించి పట్టింపులు లేకుండా నిన్ను వివాహమాడదామనికూడా తాత్కాలిక సానుభూత్యావేశాలతోనే నిర్ణయించుకున్నాను. కానీ ఇలాంటి ఉద్రేకాలలో చేసిన పనులు తరవాత ఒక్కొక్కసారి పశ్చాత్తాప పడవలసిన పరిస్థితులకు దారితీయవచ్చు. అంచేత ఈ విషయంలో కాదనుకో."

"జాలివల్లా సానుభూతితోటీ వివాహం అంగీకరించడంకంటె పరస్పరం ఇలా మాట్లాడుకుని మృదువుగా విడిపోవడం మంచిది కదూ, బావా!" ఆమె కంఠం కొంచెం రుద్ధమౌతున్నట్లు గమనించి ముగించింది. ఆమె లోలోన అనుకున్నది. 'కేవలం జాలివల్ల నన్ను వివాహం చేసుకోదలిస్తే అది సంస్కారలక్షణమయినా అత్తయ్య చెప్పినట్లు ఇరువురికీ సుఖప్రదం కాదు.'

శైలజ కన్నులలో పొంగులెత్తిన విషాదం చేరాణి కొమ్మల నీడలు ఆమె ముఖంపైన పడటంతో సుంద

దానికి కనిపించలేదు.

"శైలూ, మన రక్తసంబంధాన్ని పురస్కరించుకుని నాపైన నీకు కొంత హక్కు ఉన్నమాట నిజమే. అయితే ఆ విధ్దరమూ బావామరదళ్ళలాకాక కదాచిత్తుగా బ్రతుకుమార్గాన కలుసుకున్నవాళ్ళలా ఆలోచిద్దాం."

'అలాంటివాళ్ళతో ఇలా ఎలా మాట్లాడగలవు?' అనుకుంది శైలజ లోన.

"చూడు, శైలజా, నా నిర్ణయాన్ని నీ ఆలోచనతో నిమిత్తంలేకుండా ఎలా బయటపెట్టేనో, నువ్వు నా అలాగే నీ అభిప్రాయాన్ని వివరించు. దాన్ని నా సంతోషంతో, విచారంతో ముడిపెట్టకు. స్వతంత్రంగా చెప్పవేయాలని నా అభిమతం."

ఎంత శైలజ ఎంత ప్రయత్నించినా ఆమె కన్నీరు సుందరం కంట పడనే పడింది.

"అదేమిటి, శైలూ, ఎందుకు కన్నీరు? నిన్ను నే నేమైనా బాధపెట్టానా?"

కన్నీరు తుడుచుకుని అన్నది శైలజ — "ఏమీలేదు, బావా."

"ఏదేమిటది? చెప్పు శైలజా. నేను బాధపడుతున్నాను."

"వద్దు, బావా. నన్నపార్థం చేసుకోవద్దు. చేసుకోవు కదూ?"

"ఎప్పటికీ చేసుకోను — ముమ్మాటికీ."

బరువుగా నిట్టూర్చింది శైలజ. "మన సమస్యకు పరిష్కారం ఏర్పాటే ఉన్నది. బావా, అందుకు మనం ఒకరకంగా అదృష్టవంతులమనుకోవాలి. ఈ పెళ్ళికి అల్లుడ్నికాడా అంత సుముఖంగా లేదని నీకూ బహుశా తెలుసునుకుంటాను. మీ ప్రేమాదరాలు మాపైన ఉండటం మా అదృష్టం. నీ మనస్సు నిర్మలం, బావా. కానీ నేనే దురదృష్టవంతురాల్ని."

కించిదాందోళనతో చూస్తూ, "కొంచెం వివరంగా చెప్పు, శైలజా" అన్నాడు సుందరం.


"మనం ఇద్దరి బంధువులమై ఉండికూడా ఇంత వరకూ దూరంగా పరస్పరం అపరిచితులుగానే ఉండిపోయినాం. నిన్ను గురించి నే నాలోచించడానికీ, ఆశపెంచుకోవడానికీ ఆలంబనంగా ఉత్తరాలుగానీ, రాకపోకలుగానీ జరిగిఉన్నట్లయితే ఈ కథకి ముగింపు ఇలా వచ్చేది కాదేమో బావా. ఇంక ఏమి దాచుకోను? ఇది నా అదృష్టమేననుకో, దురదృష్టమేననుకో, లేక నన్ను నేను వంచించుకోవడమే ననుకో. రెండేళ్ళ క్రితం మా ఊరికి ఒక స్కూలు మేష్టరు వచ్చేడు. విధివశాత్తూ అతను మా ఇంట్లో అద్దెకి ఉండటం, అతణ్ణి నేనూ నన్ను అతనూ చూసుకోవడం అలా ఉండగా ఎప్పుడూ అతని తలిదండ్రులు తమ కోడలుగా నన్ను చేసుకోవాలన్న ఇచ్ఛ బయటపెడుతూండేవారు. ఈ ప్రసంగాల కారణంగా అతణ్ణి చూసినా, అతనితో మాట్లాడినా అంతరాంతరాల్లో నాకు కాబోయే భర్త అన్న భావం కలుగుతూండటమూ, తత్ఫలితంగా నాకు తెలియకుండానే నేను అతనిపైన అనురాగం పెంచుకోవడమూ, అది పరివ్యాప్తం కావడమూ జరిగాయి." కొంచెం సేపాగి తిరిగి ఇలా అన్నదామె: "మీతో వియ్యమందాలన్న నిచ్చికోరిక చంపుకోలేక, అందుకో అనుకోకుండా ఈ మధ్య నలుగురిలో నలిగిన నీ అచ్చుకథ చదివి, దానికి వాస్తవికతతో పొంతన కల్పించుకోవడంవల్లా అమ్మ ఈ విషయమై అత్యుత్సుకతతో ప్రస్తావించింది. ఈ కోరికతోనే అమ్మ నాన్నకి నామాట ఇవ్వలేదుకూడా. ఇప్పుడీ విషయం గురించి తెలతేగిన ఎదురుగాడ్పులు కూడా చివరికి నన్ను అతని పాదసన్నిధికే విసిరివేశాయి." వణుకుతో నవ్వుతూ తన కథ ముగించింది శైలజ.

"నిన్ను మనఃపూర్వకంగా అభినందిస్తున్నాను, శైలజా. ఒకవేళ నువ్వీ కథ దాచి మనం వివాహం చేసుకున్నా చివరికది ఇద్దరికీ ఆత్మవంచనగానే పరిణమించి ఉండేది. నిన్ను పొందగలిగిన అతను నిజంగా అదృష్టవంతుడు. నిన్ను దీవిస్తున్నాను."

"నాకు తెలుసు, బావా. నీ హృదయం ఎంతో ఉన్నతమైనదని."

కలగనోయి తెలియకుండా గంభీరంగా తోచినా తీసికోలేనంత ప్రేమా, అభిమానమూ, మమకారమూ సుందరంపై ఉండి కూడా తన ఆత్మసౌందర్యాన్ని ఆలోచి నిరాసక్తికరమైన త్యాగంతో ముడివేయవలసివచ్చి నందువల్ల దాన్ని వారించడానికోసం శైలజ కేవలం ఒక కథనే అల్లి చెప్పిందనీ, అది అసత్యమనీ, ఎవరెరుగగలరు, ఆ విషయాన్ని బయటపెట్టి సమాధాన్ని ఆమె శాశ్వతంగా మూసివేసుకున్నప్పుడు? ☆


మిక్కిలి ఆశ్చర్యకరమైన వినోద కాలక్షేపాన్ని పొందండి




ఇంటివద్దనే సినిమాలోలాగ మీ అభిమాన తారలు నాటలంటనే ప్రణయంతో, హాస్యంతో, సస్పెన్సు, పోరాటాలలో చైతన్య స్ఫూర్తితంగా కదులుతూ, నాట్యంచేస్తూ ఉండటాన్ని, నార్మలను, కార్టూన్లను ఎలక్ట్రిక్ ఎసి—డిసి లేక బాటరీతో తెరమీద స్లైడ్సును చూచి ఆనందించండి. తిరనాళ్ళలో, ప్రదర్శనాలలో సినిమా స్థాపించి బాగా డబ్బు సంపాదించండి. సంతృప్తి గ్యారంటీ ఇవ్వబడినది. సరికొత్తవి, ఉత్తమమైనవి-అత్యధికంగా అమ్ముడుపోవుచున్నవి. సూపర్ స్పెషల్ ప్రొజెక్టర్ వెల రు. 45-లు, ఉచితమైన 100 అ. ఫిలిం 6'×5' స్క్రీన్, ఇన్‌స్ట్రక్షన్లు, పిలిం లిస్టుతో. పోస్టేజి రు. 5—లు. డీలక్ స్పెషల్ రు. 25—, 20 అ. ల 2'×1' స్క్రీన్ ఉచితము, పోస్టేజి రు. 5— లు. ఫిలిం ఉచితముగ మార్చుకొనవచ్చును. పరిమితమైన సప్లయిలు. త్వరపడండి. మీ ఆర్డరును నేడే పంపండి.

HOLLYWOOD CINEMA CORP. (REGD.)
(APW) Kalyan ..., Delhi-6.


Pratat/HCC/18267

# వివాహ కార్యాలయం

భారత సాంప్రదాయ నిబంధనల ప్రకారము వారి వారి కుల, వంశ, విద్య, గౌరవ, కీర్తి మర్యాదలకు తగిన యోగ్యతలు గల వధువు, వరులను తెలుప గలము. నేడే వివరములకు వ్రాసి ప్లాను పొందండి.

ENQUIRY WEDDING OFFICE
Machilipatnam, Krishna Dt.

# రు. 20/-లలో ట్రాన్సిస్టర్



అఖిల ప్రపంచపు, ఖ్యాతి పొందినది. సహకార పద్ధతి క్రింద అమ్మబడుచున్నది! మీ ఆర్డరును నేడే బుక్ చేసి కొనండి.

CEYLON TRADERS (APW-20)
P. Box. 1257 Delhi.

# ఏజెంట్లు కావలెను

ఎన్నిదీరు కాశ్మీరి బూష్ అమ్ముటకు ఏజంట్లు కావలెను. మంచి రాబడి బహుమతులు అదనం ఉచిత కాంపిట్యూకు వ్రాయండి

Kashmir Beauty House,
P. B. 83,
JULLUNDUR-42

ఉచితము! ఉచితము!!

# తెల్ల మచ్చలు

మా ప్రఖ్యాతి వహించిన 'డాగ్ సాఫ' ప్రత్యేక ఔషధము తెల్ల మచ్చలను సులభముగా పోగొట్టుటలో 1925 సం॥ నుండి ప్రఖ్యాతి గాంచి యున్నది. మూడురోజుల వాడినంతనే మచ్చల తెలుపుదనం అప్పైన కొన్నిరోజులలోనే పూర్తిగా బాగుచేయు శక్తి కలదు ఉచితంగా ఒక పాకెట్ మంగ ... నకలును చూచి మోసపోకండి.

BENGAL AYURVED BHAWAN
P.O. Katri Sarai (Gaya)